క్లుప్తంగా

26 నుంచి నటరాజస్వామి వారి ఆరుద్రోత్సవాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలోని నటరాజస్వామి వారి ఆలయంలో 26వ తేదీ నుంచి మూడు రోజుల పాటు స్వామి వారి ఆరుద్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కె.ఎస్.రామారావు పేర్కొన్నారు. 26వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీశివకామ సుందరీ సమేత నటరాజ స్వామి వారి ఉత్సవ మూర్తులకు మంగళ స్నానాలు, వధూవరులుగా అలంకరణ జరుగుతుందన్నారు. సాయంత్రం అంకురార్పణ, మంటపారాధన, అగ్నిప్రతిష్టాపన, ధ్వజారోహణ, బలిహరణ వంటి వైదిక కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. 27వ తేదీ ఉదయం 8 నుంచి 11 గంటల వరకు మూలమంత్ర హవనం, బలిహరణ, ఔపాసన, మండప పూజలు, సాయంత్రం పూజా కార్యక్రమాలను జరుగుతాయన్నారు. రాత్రి 8 నుంచి 10.30 గంటల వరకు స్వామి వారి దివ్య లీలా కల్యాణోత్సవం, లింగోద్భవ కాలంలో ఆరుద్రోత్సవం, 28వ తేదీ ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి, ధ్వజారోహణం, సాయంత్రం 4.30 గంటలకు ఉత్సవ మూర్తులకు నగరోత్సవ సేవతో ఉత్సవాలు ముగుస్తాయని చెప్పారు.

అత్తింటి వేధింపులపై ఫిర్యాదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): వివాహితను వేధింపులకు గురి చేస్తున్న భర్త, అత్తింటి వారిపై కొత్తపేట పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జక్కంపూడి వైఎస్సార్ కాలనీ బ్లాక్ నంబర్ 3కి చెందిన కరిమేరక ప్రియాంక, రామకృష్ణ భార్యాభర్తలు. వీరిద్దరి ప్రేమ వివాహం కాగా ఒక బాబు సంతానం. కొంత కాలంగా రామకృష్ణ మద్యం తాగి వచ్చి ప్రియాంకను వేధింపులకు గురి చేయసాగాడు. రామకృష్ణ తండ్రి వెంకట్రావు, తల్లి సామ్రాజ్యం కోడలిని వేధింపులకు గురి చేయడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వీఎంసీలో సెమీ క్రిస్మస్ వేడుకలు



పటమట(విజయవాడతూర్పు): విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మినిస్ట్రీయల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో అసోసియేషన్ హాల్ వద్ద గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ సిటీ ప్లానర్ జీవీజీఎస్వీ ప్రసాద్ హాజరై కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. దాతల సహాయంతో పారిశుద్ధ కార్మికులకు చీరలు, కార్పొరేషన్ సిబ్బందికి నూతన సంవత్సర క్యాలెండర్‌ను అందజేశారు. కొవ్వొత్తులు వెలిగించారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వీఎంసీ మేనేజర్ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ శర్మ, అసోసియేషన్ ప్రెసిడెంట్ ధారరాంబాబు, సెక్రటరీ చలం తదితరులు పాల్గొన్నారు.

దేవి వైభవం విశిష్టమైనది



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి శ్రీ కనకదుర్గాదేవి వైభవం ఎంతో విశిష్టమైనందని పంచ సహస్రావధాని, ప్రముఖ ప్రవచన కర్త, డాక్టర్ మేడసాని మోహన్ వివరించారు. ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలోని రాజగోపురం ఎదుట కళావేదికపై గురువారం' దేవి వైభవం పై ప్రవచనం జరిగింది. తొలుత మోహన్‌ను ఆలయ ఈవో కె.ఎస్. రామారావు సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుంచి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): తాడేపల్లి మండలం కొలనుకొండలోని హరే కృష్ణ గోకుల క్షేత్రంలో మొట్టమొదటి సారి అత్యంత వైభవోపేతంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ క్షేత్రం నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా భగవంతుని నివాసమైన వైకుంఠం ద్వారాలు తెరవబడతాయని పేర్కొన్నారు. నమ్మాళ్వార్, శ్రీ వైష్ణవ సంప్రదాయంలో లక్ష్మీదేవి నుంచి వచ్చిన గురు–శిష్య పరంపరలో ఒక గొప్ప భక్తుడు, ఈ రోజున భగవంతుని వద్దకు తిరిగి వెళ్లాడని, ఆ సంఘటనను గుర్తు చేసుకోవడానికి అన్ని విష్ణు దేవాలయాల్లో ఆ రోజున సంవత్సరానికి ఒకసారి ప్రత్యేకించి వైకుంఠ ఉత్తర ద్వారం తెరవబడుతుందని తెలిపారు. ఉత్తర ద్వార దర్శనం, స్వామివారికి లక్ష అర్చన, సాయంత్రం కల్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. భక్తులందరూ ఈ ఉత్సవంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆకాంక్షించారు.

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

- నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా సేవా కార్యక్రమాల నిర్వహణ
- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి



ఎమ్మెల్యే వెలంపల్లికి కేక్ తినిపిస్తున్న పుణ్యశీల, మేయర్ భాగ్యలక్ష్మి



47వ డివిజన్‌లో తోపుడు బండ్లు అందజేత

భవానీపురం(విజయవాడపశ్చిమ): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక కార్పొరేటర్ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ భాగ్యలక్ష్మి పాల్గొని కేక్ కటింగ్స్‌తో పాటు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిట్టినగర్ 47వ డివిజన్ పరిధిలోని చిట్టిగారి పార్క్ వద్ద కార్పొరేటర్ గోదావరి గంగ, గోదావరి బాబు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు తోపుడు బండ్లు, మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. విద్యాధరపురం వంగవీటి మోహన్‌రంగా జంక్షన్‌లో 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైలవరపు దుర్గారావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే వెలంపల్లి, కొనకళ్ల విద్యాధరరావు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు రగ్గులు, పండ్లు పంపిణీ చేశారు. విద్యాధరపురం కబేళా సెంటర్ వద్ద గల 45వ డివిజన్ వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, పార్టీ నాయకులు మైలవరపు కృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మున్సిపల్ సిబ్బంది, పేద మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ..

పూర్ణానందంపేట(విజయవాడ పశ్చిమ): 34వ డివిజన్ కేదారేశ్వరపేటలో వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఏపీ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, పార్టీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు, కార్పొరేటర్ బండి నాగేంద్ర పుణ్యశీల పాల్గొని కేక్‌ను కట్‌చేశారు. అనంతరం పేదలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. నాయకులు బండి రాజ్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు. బాప్టిస్టనగర్‌లో 35వ డివిజన్ కార్పొరేటర్ బలసాని మణిమ్మ, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పాలిమెట్ల శరత్‌బాబు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. 56వ డివిజన్ పాత ఆర్‌ఆర్‌పేటలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ ఎలకల చలపతిరావు పాల్గొని కేక్ కట్‌చేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

వించిపేట(విజయవాడపశ్చిమ): వైఎస్సార్ సీపీ జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ గౌస్‌మొహిద్దీన్ ఆధ్వర్యంలో వించిపేట, నైజాంగేటుసెంటర్‌లోని పార్టీ కార్యాలయంలో వేడుకలు జరిగాయి. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఎండీ యూనుస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): 46వ డివిజన్‌లో మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. నాగమ్మ సత్రం సమీపంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెలంపల్లి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మేయర్ భాగ్యలక్ష్మి, రాయన నరేంద్రకుమార్, డివిజన్ అధ్యక్షులు వెన్నం రజనీకుమార్, నాయకులు పాల్గొని వృద్ధులకు పండ్లు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను అందజేశారు.

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆసిఫ్ ఆధ్వర్యంలో స్థానిక పంజా సెంటర్‌లో వివిధ ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించారు. పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. వైఎస్సార్ మైనార్టీ సెల్ రాష్ట్ర నేతలు వాజీద్‌ఖాన్, మొహమూద్, ట్రేడ్ యూనియన్ జిల్లా నేత గోరుసలీమ్ తదితరులు పాల్గొన్నారు. 53, 51, 54 డివిజన్లలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాయల్ హోటల్ సెంటర్‌లో స్థానిక 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. 51వ డివిజన్‌లో కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ ఆధ్వర్యంలో రాజా హైస్కూల్ సెంటర్‌లో పారిశుధ్య కార్మికులకు పండ్లు, చీరలు, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక 54వ డివిజన్‌లో మహ్మద్ అల్లీపురం పాఠశాల, ఎస్‌ఏఎన్ పాఠశాల్లో స్థానిక కార్పొరేటర్ అబ్దుల్ అర్షద్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు వాహబ్, వాజీద్‌ఖాన్, మొహ్మద్, కొనకళ్ల విద్యాధరరావు, అతీక్, ఇమామ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక 37వ డివిజన్‌లోని ఆర్‌సీఎం పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ మండేపూడి ఛటర్జీ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. విద్యార్థినులకు భోజనం ప్లేట్లను పంపిణీ చేశారు.

భవానీపురం(విజయవాడపశ్చిమ): విద్యాధరపురం 38వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ షేక్ రెహమతున్నీసా, షేక్ హయాత్ షరీఫ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. భవానీపురం గాంధీబొమ్మ రోడ్‌లో 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసి పారిశుధ్య సిబ్బందికి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. భవానీపురం 41 డివిజన్ పరిధిలోని మసీదు రోడ్డులో కార్పొరేటర్ ఎండీ ఇర్ఫాన్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజాతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. 100 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

పార్టీ జిల్లా కార్యాలయంలో..



ట్రై సైకిల్ అందజేస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): భవానీపురం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మితో కలిసి కేక్ కట్ చేశారు. వెలంపల్లి ఫౌండేషన్ ద్వారా దివ్యాంగురాలికి ట్రై సైకిల్ పంపిణీ చేశారు. కార్పొరేషన్ల చైర్మన్లు తోలేటి శ్రీకాంత్, మనోజ్ కొఠారి, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్, కార్పొరేటర్లు, రత్నకుమారి, మాధురి లావణ్య, మరుపిళ్ల రాజేష్, హయత్, తంగెళ్ల రామచంద్రరావు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న షేక్ ఆసిఫ్



పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కోటిరెడ్డి



కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ ఇర్ఫాన్



పండ్లు పంపిణీ చేస్తున్న ఆంజనేయరెడ్డి



38వ డివిజన్‌లో..

39వ డివిజన్ నాలుగు స్తంభాల సెంటర్‌లో స్థానిక కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.



45వ డివిజన్‌లో చీరలు అందజేస్తున్న మాధురి లావణ్య, కృష్ణ



44వ డివిజన్‌లో రగ్గులు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, రత్నకుమారి



పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, పండ్ల పంపిణీ



వించిపేట పార్టీ కార్యాలయంలో గౌస్‌మొహిద్దీన్ ఆధ్వర్యంలో వేడుకలు



విద్యార్థులకు భోజనం ప్లేట్లను అందిస్తున్న వెలంపల్లి, భాగ్యలక్ష్మి, ఛటర్జీ

ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేవు

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరంలోని సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేవని వీఎంసీ కమిషనర్, సెంట్రల్ ఈఆర్వో స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని బారిస్టర్ స్ట్రీట్, సూర్యారావుపేటలో ఉన్న దుర్గా రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో గురువారం ఆయన ఓటర్ల జాబితా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈ నెల 7న జరిగిన పొలిటికల్ పార్టీ సమావేశంలో సర్వే సరిగా జరగడం లేదని టీడీపీ ప్రతినిధులు ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై ప్రత్యేక బృందాలతో క్షేత్రస్థాయి పరిశీలన, డోర్ టు డోర్ సర్వే నిర్వహించామన్నారు. ఈ నెల 9న ప్రత్యేక బృందాలు అందించిన నివేదిక ఆధారంగా గురువారం బూత్ లెవెల్ ఆఫీసర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు, పొలిటికల్ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి స్థానిక ఓటర్లతో మాట్లాడామన్నారు. తనకు సమర్పించిన నివేదిక సరైనదేనని ఆయన తేల్చిచెప్పారు. ఏఈఆర్వో రామ్మోహన్‌రావు, టీడీపీ నాయకుడు నవనీతం సాంబశివరావు, టీమ్ స్పెషల్ ఆఫీసర్ ఇక్బాల్ హుస్సేన్, టీడీపీ ప్రతినిధులు రవి, రాజు, బీఎల్వోలు, వార్డ్ ప్లానింగ్ సెక్రటరీ, సూపర్‌వైజర్ పాల్గొన్నారు .

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దటమే లక్ష్యం



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దటమే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం గురువారం గాంధీజీ వీఎంసీ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి పాల్గొని ట్యాబ్‌లను అందజేశారు. ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ శకుంతల, కార్పొరేటర్ మండెపూడి ఛటర్జీ, సమగ్ర శిక్షాభియాన్ జిల్లా అదనపు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ మహేశ్వరరావు, ఉప విద్యాశాఖాధికారి కేవీఎస్ కుమార్, అధికారులు సోమశేఖర్ నాయక్, మౌలానా ఆజాద్ హెచ్‌ఎం నాగలింగేశ్వరరావు పాల్గొన్నారు.

పేదింటి పిల్లలకు డిజిటల్ విద్యావకాశాలు

భవానీపురం(విజయవాడపశ్చిమ): పేదింటి పిల్లలకు డిజిటల్ విద్య అవకాశాలను కల్పిస్తూ వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్యాబ్‌లను ఉచితంగా అందజేస్తున్నారని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి అన్నారు. విద్యాధరపురం లేబర్‌కాలనీలోని జీఎస్‌ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో 94 మంది విద్యార్థులకు ఆమె ఉచితంగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైలవరపు దుర్గారావు, హైస్కూల్ హెచ్‌ఎం రవికుమార్, స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ రజని తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి, జోజి

భవానీపురం(విజయవాడపశ్చిమ): సర్వమానవాళికి క్రీస్తు మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు కామశ్ల జోజి ఆధ్వర్యంలో 47వ డివిజన్‌లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో వ్యాపారవేత్త చింతలపూడి సత్యనారాయణ, కార్పొరేటర్ గోదావరి గంగ, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోలిమెట్ల శరత్, మాజీ అధ్యక్షుడు తోకల శ్యామ్, నగర అధ్యక్షుడు బూదాల శ్రీను, కట్టు ఆంజనేయులు, అమర్, నక్కా ప్రభుదాస్, కామశ్ల కిషోర్, వై ఆనంద్, తాంద్ర ఇంద్ర, స్రవంతి, పావని నాయుడు పాల్గొన్నారు.

భవానీపురం(విజయవాడపశ్చిమ): క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి ఎంతగానో దోహదం చేస్తాయని మన్న చర్చి ఫాదర్ రెవరెండ్ ఎం.ప్రేమ్‌స్వరూప్ పేర్కొన్నారు. భవానీపురం క్రాంబ్వేరోడ్‌లోని సెయింట్ జాన్స్ పాఠశాలలో గురువారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన లఘు నాటిక ఆహూతులను ఆకట్టుకుంది. క్రిస్మస్ కరోల్స్ పోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల సెక్రటరీ/కరస్పాండెంట్ టీ సుమన్ త్యాగరాజ్, ప్రెసిడెంట్ టీ మోనిక సుమన్, అకడమిక్ హెడ్ కేవీ కల్యాణి, పావన దీప్తి, ప్రిన్సిపాల్ సీహెచ్ సుచరిత పాల్గొన్నారు.

ఇంధన పొదుపు అందరి బాధ్యత

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఇంధన పొదుపు సమాజంలో అందరి బాధ్యత అని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. ఆ కళాశాల ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో ఎనర్జీ కన్జర్వేషన్ వారోత్సవాల ముగింపు సందర్భంగా అవగాహనా ర్యాలీని గురువారం నిర్వహించారు. విద్యుత్ ఇతర ఇంధన వనరుల వినియోగంపై అనుసరించాల్సిన జాగ్రత్తలు, పొదుపు తదితర అంశాలపై అవగాహన పెరగాలన్నారు. ఈ సందర్భంగా అవగాహనా ర్యాలీ కళాశాల నుంచి ప్రారంభమై కేటీరోడ్డు, షేక్ రాజాసాహెబ్ ఆసుపత్రి రోడ్డు తదితర ప్రాంతాల మీదుగా తిరిగి కళాశాలకు చేరుకుంది. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతంజలిశాస్త్రి విభాగాధిపతి శేఖర్‌సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎం పూర్వ విద్యార్థుల సమ్మేళన స్వర్ణోత్సవం



ఎన్ఎస్ఎం మొదటి ప్రిన్సిపాల్ మాథ్యూను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

పటమట(విజయవాడతూర్పు): పటమటలోని ఎన్ఎస్ఎం స్కూల్ స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా గురువారం పూర్వవిద్యార్థుల సమ్మేళన స్వర్ణోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల మొదటి ప్రిన్సిపాల్ మాథ్యూ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలతో ఆయనకున్న అనుబంధాన్ని, నాటి విద్యార్థులతో ఉన్న ఔత్సల్యాన్ని నెమరువేసుకున్నారు. పాఠశాల మొదటి విద్యార్థి ఎస్.జగదీష్(1974)బ్యాచ్ మాట్లాడుతూ పాఠశాల స్థాపించినప్పుడు తానే మొదటి విద్యార్థి కావటం అదృష్టంగా భావిస్తున్నానని, తాను చదివిన పాఠశాలకు 50 ఏళ్ల తర్వాత రావటం, తనతో పాటు చదువుకున్న వారిని కలుసుకోవటం సంతోషంగా ఉందన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పాఠశాల మొదటి ప్రిన్సిపాల్ మాథ్యూను పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల సుపీరియర్ జనరల్ జాన్ కలార్కల్, అసిస్టెంట్ జనరల్ ప్రతాపరెడ్డి, కరస్పాండెంట్ మౌంట్‌ఫోర్ట్, ప్రిన్సిపాల్ రాయప్పరెడ్డి, పూర్వ ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే బంగారు భవిష్యత్

డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ

కంకిపాడు: జగనన్నతోనే రాష్ట్ర బంగారు భవిష్యత్ ముడిపడి ఉందని డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు గురువారం పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు మండలాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 20 వేల మంది విద్యార్థులకు, 1800 మంది వలంటీర్లు, ఉపాధ్యాయులకు రక్ష ఫౌండేషన్ ద్వారా స్వీట్లు పంపిణీ చేశారు. పెనమలూరు మండలం చోడవరం గ్రామంలో భారీ కేక్‌ను విద్యార్థులతో కట్ చేయించారు. హ్యాపీ బర్త్‌డే జగన్ మామయ్య అంటూ విద్యార్థులు సీఎం జగన్‌కు పుట్టినరోజు వేడుకలు జరిపారు. పెనమలూరు జెడ్పీ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి సీహెచ్ నవీన్ నవరత్నాల పోస్టర్‌లో జగన్ ఫొటో ఉండేలా డ్రాయింగ్ గీసి డీసీఎంఎస్ చైర్‌పర్సన్‌కు అందించాడు. కార్యక్రమంలో చోడవరం సర్పంచ్ కాకర్ల వెంకటరత్నం, పెనమలూరు సర్పంచ్ లింగాల భాస్కర్‌రావు, మాదు శివప్రసాద్, మరీదు గురుప్రసాద్, గుడ్డేటి రాజా, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో చిన్నారుల ప్రతిభ

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కేబీఎన్ కళాశాల కరాటే ఉచిత శిక్షణా కేంద్రం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచి పలు బహుమతులను సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. తమ కళాశాల రెండు దశాబ్దాలుగా బయట విద్యార్థినులకు, ఇతర పాఠశాల చిన్నారులకు ఉచితంగా కరాటే శిక్షణా కేంద్రాన్ని నిర్వహిస్తోందన్నారు. ఇటీవల బ్రహ్మం షితో రి కరాటే అకాడమీ ఆధ్వర్యంలో 14వ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ –2023 పోటీలను నిర్వహించిందన్నారు. ఈ పోటీలకు తమ కరాటే కోచింగ్ సెంటర్ విద్యార్థులు హాజరై పలు బహుమతులను సాధించినట్లు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, కరాటే ఇన్‌స్ట్రక్టర్ జి.వరలక్ష్మీదేవిని కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు తదితరులు అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఏపీ జైన్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్‌కొఠారి అన్నారు. 52వ డివిజన్ పరిధిలోని 181 సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను బోర్డును ఆవిష్కరించారు. అనంతరం డివిజన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. రానున్న ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లోనూ విజయం సాధిస్తామన్నారు. డివిజన్ పార్టీ ఇన్‌చార్జి తంగెళ్ల రాము, నాయకులు పి.సుబ్బారావు, బి.రమేష్, సుశీల పాల్గొన్నారు.